


*ప్రేమలో పడటం అంత సహజమైన పరిణామం మరొకటి లేదు. దానితోనే చిక్కంతా ఉంది. ప్రేమ కలకి మరో ప్రపంచం ఉండదు. అది వాస్తవానికి సన్నిహితమా, కాదా అన్న ప్రశ్నలేదు.*

---

ప్రేమపెళ్ళిలో పద్మ విశ్వానికి రెండేళ్ళకి కనువిప్పు కలిగింది. ఈ రెండేళ్లలో ప్రేమకోసం అతను చేయని పనంటూ లేదు. కానీ అతను ఎవరూ ప్రేమించినట్టు అనుమానం అక్కరలేదని.

ప్రాచీనకాలంలో ఈ ప్రేమించుకునే పద్ధతు ఉండేవో, లేవో! అసలు ఉన్నా అవి ఏ కోణంలో ఉండేవో తెలుసుకునేందుకు ఆధారాలు శూన్యం. ఈ ఇరవయ్యో శతాబ్దంలో దానికి సవాలక్ష మార్గాలున్నాయి. రాజుల కాలంలో 'వైశ్య సాహసి లక్ష్మి' అని ప్రాణానికి తెగించి ఏ పారిజాతం సేకరించుకొని వచ్చినంతవరకో

చేస్తేనేకాని ప్రేమించేది కాదుట ఆడదయి పుట్టిన అమ్మాయి. ఈ కాలంలో అలా కాదు, మూక్ష్మంలో మోక్షం. వీధినుంచి అలా ఓ అమ్మాయి వెడుతుందనుకోండి. అప్పుడు ఆ ఉన్నపళంగా అక్కడ నిలుచున్న పురుషపుంగవు డెవడైనా ఆమె— ఈ కాలంలో మహిత భావా భావ మధ్య కాదు కాబట్టి — బిగుసుకుపోయిన నడుం వంచుకొనేలోగా తానే వంగి, "ఇందండి మీ కర్చీఫ్ జారిపడింది" అని దాన్ని సవినయంగా అందించి, ఆమె ముఖారవిందానికేసి తన చూపు రెండు పర్యాయాలు రెప్పవాల్చకుండా దిగ దుడిచివేస్తే, తన పని అయిపోయినట్టే లెక్క.

మరి విశ్వం అంత చిన్నపనైనా చేయలేదా? అని తర్కించుకుంటే అంత చిన్నపని లేం ఖర్మ, పెద్ద పెద్ద ఘనకార్యాలు కూడా చేశాడు.

అమ్మాయిలంతా పిక్నిక్కులకు, షికార్లకు వెళ్ళుతుంటే, తానెన్ని పర్యాయాలు వారి వెంట పొంచి పొంచి వెళ్ళి, మాటల సందడిలో వారు మరచిన వస్తువు లెన్ని వారి కందించలేదు? కాలేజీలో తన తోటి అమ్మాయిల కెందరికి నోట్సు వ్రాసిపెట్టలేదు? వారు కావాలంటే వారి గదికి స్వయంగా పట్టుకెళ్ళి యిచ్చాడే! బస్సులో తానెన్ని పర్యాయాలు లేచి వారికి సీటివ్వలేదు? ఎన్ని పర్యాయాలు వారి టికెట్టుకు డబ్బులు తక్కువపడితే తన జేబులోనుంచి యివ్వలేదు? అయినా, తన నొక్క నారీమణి క్రీకంట చూచిన పాపాన పోలేదు. తాను చేసిన విశ్వప్రయత్న మంతా ఒక్కరిని వలపించే అందుకూ సరిపో లేదే? అని ఖేదం కలిగింది ప్రేమసముద్రంలో పడి తలమునకలౌతున్న విశ్వానికి.

మాటవరుసకు, ప్రేమకు ఈ మార్గాలే పరి మితమైనవని కాదు కాని, సినిమాల్లో చూస్తే, ఇంకా విచిత్రమైన విషయా లుంటాయి. అలాంటివాటికి వస్తే సైకిళ్ళ టోకరాలీయడం, వారి పర్సులనే కాజేసి వారికే బహూకరించడం వంటివి కొన్ని ఆధునిక పురుషపుంగవులు చేసే ఘనకార్యాలు.

మూడవ ప్రకరణంలోకి వస్తే, ఏ వీధి నుంచైనా వెడుతుంటే పైని పళ్ళతొక్కల వర్షం కురియడం, యిల్లూడ్చిన కుప్ప, పొయ్యి లోని బూడిదో, గోడలు దూకేవారి చెప్పులో, గదులు కడిగిన నీళ్ళో పడి అభిషేకంచేసి తెరవెనక వారికి ప్రేమ నుత్పన్నం చేసేవి కొన్ని.

విశ్వం రెండో ప్రకరణంలో కొంత సాధిం చాడు. ఆబిడ్ రోడ్డమ్మట, నయాపూలు పొడ వునా, సుల్తాన్ బజారులో, ఇంకా దేవుడు మేలు చేస్తే జేమ్సు స్ట్రీటులో, జనరల్ బజారులో తాను తిరిగిన తిరుగుళ్ళు గడియారపు సెకండ్ల ముల్లు ప్రదక్షిణాల్లాగ లెక్కే లేదు.

మూడో ప్రకరణంకోసం, మాపులు, ముని మాపులు, వరవాతలు కూడా గంగాస్నానానికి వెళ్ళి నట్టు వినియోగించాడు. కాని ఓ పర్యాయం ఏతదుద్దేశంతోనే ఓ సందులో నుండి వెడు తూంటే పిట్ట గోడపైనుంచి తనపై యిల్లు చిమ్మిన కుళ్ళు పడింది. తనకింక ఒక మహాద్భాగ్యం వలచి ఒడిలో పడిందని ఎగిరి గంతేసి, తిన్నగా ద్వారం దగ్గరికెళ్ళి, తలుపు టకటక లాడించాడు. ఇల్లు తెరుచుకొని ఓ మహంకాళి గావల్సు బయటికి వచ్చింది హస్తంబునందు చీపురు ధరించి. ఆమెను చూచి సగం చచ్చిన విశ్వం "తల్లీ! కుళ్ళు చల్లే అప్పుడు కాస్త వీధిలోకి చూచి చల్లకూడదూ?" అన్నాడు వినయంగానే.

ఆవిడగారు "ఏమయ్యోయ్, సడిర్లోడ్డు పెట్టుకొని మా గోడంచునుంచి వెళ్ళవలసిన ఖర్మేం వచ్చింది నీకు? ఇదేం కాలమమ్మా ఈ కాలపు కుర్రవాళ్లంతా గోడలచాటున నక్కి తిరుగుతారు? తగిన శాస్తే జరిగిందిలే!" అని వాకిట్లో బల్లవేసుకొని కూర్చోలేదు కాబట్టి అరచేతులు గుద్దుతూ మాట్లాడి, అంతవరకు చల్లిన కుళ్ళు పోగా కల్లాపికూడా కలిపి మొహాన కొట్టడానికి సిద్ధపడింది.

విశ్వం గబగబా చాటుకెళ్ళి, 'హా! భగవాన్! ఈ సుప్రభాతంబున ఇటువంటి దుష్ట సంఘ టన జరిగింది' అని భోరున ఏడ్చేసుకున్నాడు. ఇన్ని తిప్ప లనుభవించిన తర్వాత ఆడవాళ్ళ ప్రేమించే గుణం తనలో ఒక్కటీ లేదని తెలిసి వచ్చిం దతనికి.

ఒకానొక సుదినంబున స్నేహితుడు వసంత విహార్ లో కనిపించితే, తన గోడు చెప్పుకొని దోసెడునీళ్ల కేడ్చేశాడు. "బ్రదర్, నన్నెవరూ ప్రేమించలేదు. ప్రేమలేని పెళ్లి నాకిష్టంలేదు. ఈ మాట వినేసరికి మా అమ్మ బెంగపెట్టుకొని మంచంపట్టి 'నా కొడుక్కి పెళ్ళిరాత ఎందుకు రాయలే'దని బ్రహ్మదేవుడిదగ్గర కెళుతుంది. ఆ ముసలాడు 'ఈ కాలప్పిల్లలకి నేను రాసేదేం లేదు. అంతా వాళ్లఇష్ట మే'నని ఆ తప్పు నాపైనే మోపుతాడు. నాకీ లోకంలో పెళ్ళాం పుట్టలేదు కాబట్టి ఒంటిగా ఉండలేక నేను చనిపోతాను. నేను చచ్చింతర్వాత మిత్రశోకంతో నీవు మాత్రం..." అని విశ్వం జేబు రుమాలుతో కళ్లొత్తుకున్నాడు.

మిత్రుడు రామమూర్తి గోడనానుకొని, విశ్వం గోడంతా విన్నాడు. విని "అయితే యింకేం చేశావు భాయి? ఈ కలికాలంలో ఆడదై పుట్టిన దానికి హృదయం లేకుండాపోయింది, మొగాడికి బుద్ధిలేనట్టు" అని ఉపమింతామని పెదవుల దాకా తీసుకున్న ఉప్మాను తీసుకొని, చప్పరించి మ్రింగి, "భాయ్! ఆంధ్రుడవై పుట్టిన నీకే ఆంధ్రరాజధానిలోనే ఇంత అవమానం జరిగింది. ఒంటెద్దు బండేసుకొని జంట నగరాల్లో గాలిం చినా నిన్ను ప్రేమించే పిల్లే చిక్కలేదూ? ఇప్పుడు చేయూర్పిందేమిటంటే?" ఒకసారి పైకప్పుకేసి, సర్వర్ పట్టుకొస్తున్న టీ కప్పుకేసి చూచి, "ఈ ప్రేమలో పడ్డవారందరికి బుద్ధి లేకుండా పోతూంధోయ్" అని ఉపక్రమించాడు.

విశ్వం కరిగి నీరైపోతూ, "నాకుగూడానా?" అని కుర్చీలో చేరగిలపడ్డాడు.

"ఆహా—నీక్కాదు భాయ్! ఆడాళ్లకి అసలు, వాళ్లసలు మొదలు ప్రేమించే మొగుడు దొరి కితే తమకింకేం అవసరం లేదంటారు."

"అందుకేకథరా బ్రదర్ నేనింతగా గాలిం చేది? పెద్దలు నిశ్చయించిన పెళ్లి చేసుకుంటే ఆ వచ్చింది కాస్తా పైద్దదై వచ్చాకా, దానితో సామ్ములేవు! బట్టలేవు! అవి లేవు! ఇవి లేవు! అని సాధింపులు మొదలుపెట్టి, అలకపానులు

# గుడ్డులో కోడిపిల్ల!

**స్నేహితులను** ఆశ్చర్య పడేలా చేయాలని చూస్తాం కదూ? మీదగ్గర ఒక ఎక్స్రే మెషీను ఉందని చెప్పండి. దాన్ని నమ్మేలా చెయ్యడా నికి యిదీ పద్ధతి.

ఒక ఉల్లిపొర కాగితం తీసుకోండి. ఒక బల్లమీద చదరంగా కన్నర చేసి, అక్కడ యీ కాగితం అంటించండి. ఇది తెర. దీని వెనక రెండు దీపాలు పెట్టండి. ఒకదాని ముందర కోడిగుడ్డు ఆకారంలో కత్తిరించిన అట్టను నిల్చో పెట్టండి. ఇంకొకదాని ముందు కోడిపిల్ల బొమ్మ చిన్నసైజులోది కత్తిరించి పెట్టండి. రెండు నీడలూ తెరమీద పడేలా చూడండి.

మీ స్నేహితులను తెర ముందు కూర్చోమనండి. ఒక దీపం ఆర్పే యండి. రెండోది జాగ్రత్తగా పద్ది నీడ సరిగా తెరపైనున్న కాగితం మీద పడేలా చూడండి. "ఇదిగో, గుడ్డు చూశారా? దీన్లోనే కోడి పిల్లని చూడండి" అని మీ స్నేహితు లకు చెప్పి రెండో దీపాన్ని వెలిగిం చండి. గుడ్డు నీడపైనే కోడిపిల్ల నీడకూడా పడేలా చూడండి. మీ స్నేహితు లిది చూసి ఆశ్చర్యపడ తారు. నిజంగానే కోడిగుడ్డులోపల ఉన్న పిల్ల కన్పిస్తుందని భ్రమ పడతారు. ఎక్స్రే ఉందని నమ్మి మీ స్నేహం వదులుకోలేరిక! చేసి చూస్తారా?

'జయశ్రీ'

సర్దుతూంటే, ఆ లతాంగి కాటుకకంటినీరు కారుతూండగా, పాదంబులదగ్గర కూర్చొని ఆ వ్యథ ననుభవించేబదులు ప్రేమించిన అమ్మాయిని చేసుకుంటే వాళ్ళిద్దరిలో అనురాగము లతలా అల్లుకొని ఒకరి మనస్సు మరొకరికి బంగారానికి వెలిగారంలా అతుక్కుపోతారు. ఏ పేచీలూ రావు వారి మధ్య."

"అవును. ఆరంభంలో ఆ పిచ్చి అలాగే ఉంటుంది. ఆడదానికి ప్రేమించిన మొగుడు దొరికాక, ఇంత చక్కని మొగుడున్నప్పుడు ఏది లేకుంటే ఏం? తర్వాత అన్నీ వారే కావాలంటారు."

"ఏం మాట్లాడుతున్నావ్ భాయ్, ప్రేమ తత్వం తెలిసికూడా గుడ్డివాడిలాగా?" అన్నాడు ముఖం సోడాబుడ్డిలా పెట్టి విశ్వం.

"నాన్సెన్స్. ఈ మాటలు నేనంటున్నానా? షేక్స్పియర్ అన్నాడు" అన్నాడు రామమూర్తి.

"అనేశాడూ ఆ కాలంలోనే! అప్పుడే!" అని గ్రుడ్లు తేలేశాడు విశ్వం గ్లాసుడు మంచినీళ్లు పట్టిస్తూ.

"ఇదిగో భాయ్! పగవాడికైనా పెళ్లిచేసుకోమని సలహా ఈయరాదు. కాని, నీవు అదిలేకుంటే బ్రతుకలేనంటున్నావు కాబట్టి చెప్తున్నా. నీకో మేనత్త అనేవారెవరైనా ఉన్నారా?"

"ఒకర్తెగాదు, ఇద్దరున్నారు."

"అయితే నీకోసం పెళ్లామే పుట్టలేదంటావేమోయ్? ఏనాడో పుట్టింది. నీకంటె మొదలే పుట్టింది."

"నా పెళ్లాం నాకన్న మొదలా?" అన్నాడు ఆవకాయజాడి మూతంత నోరుతెరుచుకొని విశ్వం.

"అవునోయ్, నీ పెళ్లామే. ఆ యిద్దర్లో ఎవరికైనా ఆడపిల్లలనే పదార్థాలు కలిగిఉన్నారా లేదా చెప్పు?"

"మా చిన్నత్తయ్యకు ఉంది ఓ పిల్ల. ఇంకా పెళ్లికూడా కాలేదు. దానిపేరు సుశీ. వారుకూడా యిప్పుడిప్పుడే వచ్చి చంచల్‌గూడాలో ఉన్నారు."

"అయితే ఇంకేం? ఆ అమ్మాయి నీతర్వాతే పుట్టి ఉంటుంది. నీతర్వాత పుట్టితే మరీ మంచిది. తక్షణం ఆ అమ్మాయిని పెళ్లిచేసుకో. ఆ అమ్మాయి నీకోసమే పుట్టి ఉంటుంది" అన్నాడు రామమూర్తి హుషారెక్కి తెప్పరిలుతూ.

"నీవూ అన్నావూ ఆమాట!" అన్నాడు డబుల్ పేలైపోతూ విశ్వం. "మా అమ్మ ఆమాటే అంటూంది. బ్రహ్మదేవుడు నిన్ను, మా అమ్మను ఒకే అచ్చులో అచ్చుపోసినట్లున్నాడు. అది పల్లెటూరులో పుట్టి పెరిగింది. దానికి ప్రేమ పంచాంగాలేం తెలుసు? అందుచేత నేను ఛస్తే కూడా దాన్ని పెళ్లిచేసుకోను."

"ఆహాఁ, అంతమాట అనకు. చచ్చినాక గాదు, బ్రతికుండగానే ఆపని జరగాలిగాని. ఆ పిల్ల నీ పెళ్లామై పుట్టితే ఎట్లా మరి?" సందేహించాడు రామమూర్తి.

"పుట్టినా సరే నాకక్కర్లేదోయ్" అన్నాడు విశ్వం ఖచ్చితంగానే.

"అయితే నీవో పని చేస్తావూ?" అన్నాడు

# జబ్ ప్యార్ కియాతో...

రామమూర్తి, చటుకున బుర్రలోకి ఓ ఐడియా వచ్చి.

"ఏమిటో చెప్పి పుణ్యం కట్టుకోరా" అన్నాడు విశ్వం.

"నీ వెప్పుడైనా పేపర్లు చదువుతున్నావా?"

"ఆహాఁ!"

"వాంటెడ్ కాలమ్సు చూస్తూంటావా?"

"ఇదేం ఉద్యోగం కాదురా బ్రదర్, వాంటెడ్ కాలమ్సులో వెదకటానికి."

"కాదురా, సన్యాసీ! వాటిలో 'వరుడు కావలెను', 'వధువు కావలెను' అని అప్పుడప్పుడు పడుతుంటాయి. అన్నట్లు మరిచాను 22 వ తేది పత్రికలో వాంటెడ్ కాలమ్సుక్రింద 'వరుడు కావలెను, రావు బహద్దూర్ కూతుళ్లకి' అని చూచినట్లు జ్ఞాపకం. వచ్చేనెల ఆరో తేదీన అల్లుళ్ల ఇంటర్వ్యూ కూడా ఉంటుందట. దానికి నీవుకూడ వెళ్లి చూడవోయ్! ఒకవేళ ఏ అమ్మాయికైనా నచ్చుతావేమో?" అని సలహా యిచ్చాడు రామమూర్తి.

"ఏమిటీ! మొగుళ్లకోసం ఇంటర్వ్యూలా? అయితే అక్కడో లేడీస్ సెలక్షన్ కమిటీ ఉంటుంది. ఒక్కొక్కరి ముందే నెగ్గలేకపోతే అందరి ముందెలా నెగ్గగలం చెప్పు? నాకు నమ్మకం లేదు" అన్నాడు విశ్వం.

"భాయ్! కక్కొచ్చినా కళ్యాణమొచ్చినా ఆగదు. ఇంతవరకు నీకు అది రాలేదు కాబట్టి నిన్నెవరూ ప్రేమించలేదు. ఇప్పుడు వచ్చింది, వచ్చినట్లుంది కూడా. అందుకు నిదర్శనం నాకిది జ్ఞాపకం రావడమే బ్రదర్. అందుచేత, నీవు యిప్పుడే ఈదారివెంటే చక్కగా స్ట్రెయిట్ లైబ్రరీకి వెళ్లి 22 వ తేదినాటి పత్రికను తీసుకొని, వాంటెడ్ కాలమ్సులోని రావు బహద్దూర్ పూర్తి అడ్రసు రాసేసుకొని, ఓ దరఖాస్తు పటు, పత్రిక పిటు పారేసి వెళ్ళు" అన్నాడు రామమూర్తి.

"బ్రదర్, నీవు చెప్తున్నావు కాబట్టి, ఇదే నా చివరి ప్రయత్నం ఇంక!" అంటూ కాళ్లీడ్చుకుంటూ కడప దాటాడు విశ్వం.



'ఇక సుఖాంతమే!'

చిత్రం—రాజాధ కృష్ణ (ధవళేశ్వరం)

"శుభం కోరుతూ వెళ్లరా సన్యాసీ" అన్నాడు రామమూర్తి.

శుభం అనుకుంటూ అతడు వెళ్లి 22 వ తేదీ పత్రికను సంపాదించి అందులో చూచాడు. "రావు బహద్దూర్ నలుగురు కూతుళ్లకు వరులు కావలెను. వయస్సు 25 సంవత్సరములకు మించరాదు. కాలేజీ విద్య పూర్తిచేసినవారై ఉండవలెను. లేదా కాలేజీలో చదువుచుండవచ్చును. పరీక్షకు రాగోరువారు ఈ క్రింది అడ్రసుకు ఎనిమిది అణాలు మాత్రం పంపిన, దరఖాస్తుఫారం పంపబడును. దరఖాస్తులు మాకు చేరు చివరితేది 28. వచ్చేనెల ఆరో తేదీన ఇంటర్వ్యూ జరుగును. దరఖాస్తుదారులందరూ ఇంటర్వ్యూకు రా ప్రార్థితులు.

"షరా! ఎన్నిక అయినవారికి మాత్రమే ఛార్జీలు, భోజన ఖర్చులు భరించబడును."

చదువుకొని 'హారి! పీడ సిగతరగా! కాలాన్నెంత ముందుకు లాగాడు! కూతుళ్ల పెళ్లిళ్లకి ఇంటర్వ్యూ!' అని నాలిక కరచుకున్నాడు విశ్వం. తర్వాత పోతే పోయినయ్! ఎనిమిదణాలే కదా అని రావుబహద్దూర్ పర్సనల్ సెక్రటరీకి పంపి, దరఖాస్తుఫారం తెప్పించుకొని, దానిలోని నేం, పర్‌నేం, ఆక్యుపేషన్, ఇన్‌కం, ఫామిలీ మెంబర్స్, ఇది వగైరా వగైరా అన్నీ బడిలో చేరే పిల్లవాడిలాగా పూర్తిచేశాడు. వీధి కెమేరా వానితో రెండు ఫోటోలు కొట్టించుకొని, ఒకదానికొకటి అతికించి సైన్‌చేసి పోస్టులో వేశాడు. తన అప్లికేషన్ ఫారం రోల్ నంబర్ 556. అతనికి తన రోల్ నంబరు చూచుకుంటే ఆశ్చర్యం వేసింది—ప్రకటన పడిన వారంగోనాటికే తన నంబరు 556, దేశంలో తనలాంటి వారెందరున్నారా అని.

రావలసిన వేళ వచ్చి అయిదు దినాలు దాటిపోయినవి. ఆరోనాడు పదిగంటలకు విశ్వం, రావు బహద్దూర్ ఇంటిముందు నిలిచాడు. అక్కడ మూగిన యువకసమూహాన్ని చూసి అతని నాలుక పిడచకట్టుకుపోయింది.

ఇంటర్వ్యూలోనికి వెళ్లివచ్చిన ఒకరొకరి ముఖాలు ఆవకాయ జాడీలోని మూట తగిలినట్లు, అముదం త్రాగించినట్లు, చింతకాయలు నమిలించినట్లు, ఉప్పులేని కూర తినిపించినట్లు రకరకాలుగా కనిపించాయి. వారి ముఖాలు చూచి విశ్వం ముఖం వాడిపోయింది. 'లోపం కూర్చుని ఇంతమంది గుండెల్ని దిండేలెత్తిస్తున్న ఆ అమ్మాయి తనను వరిస్తుందంటే ఏం నమ్మకం? ఇదేదో ముడిచ్చిగాని, పెళ్లిమాత్రం గాదు. పెళ్లిచేసుకునే ఆడదాని కిందరు మగాళ్లెందుకు?' అని మనస్సులో తర్కించుకున్నాడు విశ్వం.

మరో అరగంటకు పిలుపొచ్చింది విశ్వానికి. అతడు లోపలికి వెళ్లాడు. ఎదురుగా రంభ, ఊర్వశి, తిలోత్తమ, మేనక ఇత్యాదయః తరీరాలతో పరివేష్టించబడిన పెళ్లికూతుళ్లు కనిపించారతనికి. అతడామెకు చెయ్యెత్తి నమస్కరించాడు. ఆమె ప్రతినమస్కరించింది. మిగతా ఉన్నవారంతా గొల్లుమన్నారు.

ఓ కంఠం, "మిస్టర్! ఇదేం ఉద్యోగాలిచ్చే ఆఫీసు కాదు" అంది.

"అవును. నాకు తెలుసు. మగారి గుండెల్ని టపటపలాడించే ఆఫీసు" అన్నాడతడు.

"ఏయ్ మిస్టర్! మాటలు తిన్నగా రానీయ్. ఆమె ఎవరనుకున్నావ్?" అంది ఇంకో కంఠం.

"అదీ నాకు తెలుసు" అన్నాడు విశ్వం.

"అయితే, ఎందుకొచ్చావిక్కడికి?" అంది కనుబొమ్మ లెగరేస్తూ ఓ కలకంఠి.

"తమ ఒక్కొక్కరికి పెళ్ళిళ్ళకోసం తగిన జోడు దొరకలేదని ఇందర్నవమానిస్తున్న మీ రాణులు, ఆడకూతుళ్ళనా అని మాడ్దామని కొచ్చాను" అన్నాడతడు.

"ఆఁ! ఎంతమాటన్నాడు!" అన్నాయి కంఠా లన్నీ, స్వరాలన్నీ గుడ్లు తేలేసి.

"ఇది అసలైన పోటుగేవా?" అంది ఓ చెణుకుస్వరం.

"అనుమానముంటే పరీక్షించుకోవచ్చు. వచ్చిన పనైపోయింది. వస్తా" అంటూ వెనక్కు తిరిగాడు విశ్వం.

"ఏయ్! మిస్టర్! నీ అడ్రస్?" అడిగిందొక కంఠం.

"దరఖాస్తుపైనుంది. చూసుకోవచ్చు. ఆమాత్రం ఓపిక లేకపోతే చెపుతా వినండి: పెళ్లి చూపుల విశ్వనాథం, కల్యాణమండపం, మహంకాళివీధి, యింటి నెంబరు 420" అంటూ కడపదాటి రోడ్డుపైబడి, బృందావన్‌లో దూరి వాళ్లెదుట తనకు కలిగిన గుండెనిబ్బరానికి గుండె ఎండుకుపోగా ఏకాఏకిని నాలుగు గ్లాసుల నీళ్ళు పట్టించి, మరీ చల్లబడుతానేమోనని ఓ కాఫీ త్రాగేశాడు. 'స్నేహితునిమాట పట్టుకొని వెళ్లితే తనకెంత అవమానం జరిగింది!' అని బరబరా మళ్లా వెనక్కుతిరిగి రామమూర్తిని దొరకబుచ్చుకొని, జరిగిందంతా అతని ముఖాన కక్కేసి, రాత్రి ఎనిమిదింటికి గదికి చేరి కులాసాగా కాలం గడపసాగాడు.

మరునాడు ఉదయం ఏడు కాకుండానే ఫోన్ మ్రోగింది అతని ఎదుట. ఇంత ప్రొద్దున్నే ఎవరు? అని రిసీవరు చెవిదగ్గర పెట్టుకున్నాడు [illegible]శ్వం.

"ఎవరు? విశ్వనాథంగారేనా?"

"నేనే. ఆఁ—ఆఁ ఎవరు మీరు?"

"నేను రావుబహద్దూర్ రెండోకూతుర్ని, ప్రవాళాన్ని. మీరు నిన్న నా గదిలోనికి వచ్చినప్పుడు నా స్నేహితురాండ్రు చేసిన అల్లర్ని మన్నించాలి. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. ఈ సంగతి రాత్రే మా నాన్నగారికి చెప్పాను. ఈ సంగతి మీరు పదిగంటలకల్లా పత్రికలో చదువుకుంటారు."

'అరెరె ఎంతపని జరిగిపోయింది!' అని నాలుక కరుచుకున్నాడు అతడు. గుండెకాయ మాంసంది కాబట్టి పగిలిపోకుండా ఆగిపోయింది. పది నిమిషాలు సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయి ఆ తర్వాత 'హలో! హలో!' అని పలకరించాడు ఫోనులో. పలకలేదు ఎవరుకూడా. రిసీవరక్కడ పెట్టేశాడు.

హమ్మయ్యా! ఇంతకాలానికి తానొక మగాడినేనని తనపై తనకు నమ్మకం కదిలిందతనికి. 'నిజంగా తనకు కళ్యాణం వచ్చినట్లుంది స్మీ! లేకపోతే ఆడజాతి కీబుద్ధి ఎలా పుడుతుంది?' అని కాస్సేపు పిచ్చివాడైపోయాడు.

సూర్యుడావాడు బరా బరా ఒకటే పరుగు. పదిగంటలకల్లా పత్రికలో "రావుబహదూర్‌గారి కూతుళ్లకు వరనిశ్చయం. వచ్చే నెల 16 వ తేదివాడు పెళ్లి" అని వార్త రానే వచ్చింది. ఇంటింటా ప్రాకింది.

నాలుగు గంటలకు పోస్టుమను వచ్చి "పోస్టు సార్!" అని కేకేశాడు. విశ్వం లోపల్నుంచి అతని కెదురుపడ్డాడు.

"ఈనాడు పోస్టంతా మీదే సార్! మీకు యాభై ఉత్తరాలు. యాభై" అంటూ ఓ కట్ట సంచిలోనుంచి బయటకు తీశాడు.

"యాభై ఉత్తరాలే! అన్ని నాకే వచ్చాయా! నీవా అడ్రసులన్నీ సరిగా చూశావా?" అన్నాడు దిగులుగా విశ్వనాథం.

"ఏంటిసార్! ఇంతకాలంనుంచి మిమ్మల్ని చూస్తున్నాను. మీకు వచ్చిన ఉత్తరమే ఎరుగనూ!" అంటూ అతడో కట్ట చేతికిచ్చి వెళ్లాడు విద్యాదరంగా.

'ఓ మైగాడ్! ఇన్ని ఉత్తరాలే! నా కెవరు వ్రాసివుంటారు? ఎక్కడో భూకంపం వచ్చేసి ఉంటుంది. లేకుంటే బ్రహ్మాండమైన తుపాను వచ్చేసింది' అని గుండెనిబ్బరం పట్టలేక అవన్నీ ఓసారి లెక్కపెట్టుకున్నాడు.

అవి సరిగ్గా యాభై కవర్లు ఉన్నాయి. వాటన్నిటిని కట్టగా కట్టుకొని బాగులో వేసుకొని మిత్రుడిదగ్గరికి వెడుదామని స్టాండుకి నడిచాడు. బస్సు చిక్కించుకొని ఓ సీటుప్రక్కకు నిల్చాడలాగే; ఆగటానికి ప్రయత్నిస్తున్న గుండె చేతబట్టుకొని.

అతడాలాగు నిలుస్తానే, ప్రక్కసీటునుంచి తొగరుదార పిల్లలాంటి ఓ పిల్ల చటుక్కున నిలచి అతనివేపు తన సీటుపై కూర్చోవలసిందిగా చూచింది. ఆ చూపుతో అతని గుండె స్థితి మళ్లీ మామూలుకు వచ్చి 'తప్పదియ్యా, తెల్లవారి ప్రొద్దుమూకేసరికే లోకం ఎంత మారిపోయింది! నిన్నటిదాకా బస్సులో నిలుచుంటే ఏ ఆడజీవి తనకు చోటీయలేదు. తానే ఒకరికిస్తూపోయాడు. కాని — ' అనుకొని విజయగర్వంతో మెర మెర మెరసిపోతూ సీటుపై కూర్చున్నాడు. ఆ అమ్మాయి అతని ప్రక్కకు స్తంభం పట్టుకొని నిలబడింది.

బస్సు నెక్స్టు స్టాపులో ఆగేవరకు ఎక్కేవారు ఎక్కనూ, దిగేవారు దిగనూ, సర్దుకునేవారు సర్దుకోనూ, ఓ ఆలుమగలమధ్య ఓ సీటు మిగిలింది. గృహసూత్రాలప్రకారం ఆలుమగల మధ్య ఒకే సీటవుంటే, అది కాస్తా ఆమె ఆయనగారికే దత్తంచేసి తాను గోడ కానుకోవడమో, క్రింద కూర్చోనటమో చేస్తుంది. కాని బస్సు పద్ధతులు దానికి వ్యతిరేకం కాబట్టి ఆయనగారు నిలుచున్నారు. ఆమెగారు కూర్చుంది.

అదే బస్సు ఇంకోదగ్గర ఆగేవరకు ఈ పర్యాయం రెండుసీట్లు మిగిలిపోయాయి. ఇందాకటి ఆలుమగలు సర్దుకొని విశ్వానికి ప్రక్క సీటుపై జతగా కూర్చున్నారు. కండక్టరా గుర్రపుకొలువు పిల్లను కూర్చోమని ఎంతో బలవంతం చేశాడు కాని ఆమె కూర్చోలేదు.

అది చూస్తూ వెనక కూర్చున్న ఓ నెరవబోయే తలకాయ "పాపం పల్లెటూరిదిలాగుంది. ఆ అమ్మా యెవరో ప్రక్కగా మగడు గుంటకదిండులా కూర్చుంటే అతని ఎదుటా ఏలా కూర్చుంటుందయ్యా? ఆయనగారు ఆమకొని నుంచోనన్నా నుంచుంటే ఏమవుతుంది? బస్సులోకూడా డిగ్నిటీ? బోడి డిగ్నిటీ? కట్టుకున్నవాళ్ల నేడిపించే డిగ్నిటీ?" అన్నాడు.

అది విని ప్రక్కనున్నాయన ఆలు పికిలిపికిలి నవ్వింది విశ్వాన్ని చూచి. ఆ నవ్వులో 'జంటిల్మెన్, నీ డిగ్నిటీకి ఈ పల్లెటూరు గొడ్డునెక్కడ కట్టుకున్నావయ్యా! తెచ్చుకున్నావో! బస్తీ తర్ఫీదయినా యివ్వలేదే?' అన్న ఆమె దృష్టి అతన్ని అతల, వితల, సుతల, పాతాళ లోకాల్లో పాతివేసింది.

'డామిట్! కథ అడ్డం తిరిగింది. అసలీ పిల్లని లేచి నుంచోని నేను సీటీయమన్నానా ఏమిటి? అమాంతంగా అందరి ఎదుట నా పెళ్లామై కూర్చుంది' అని లేచి నుంచోని తనను దుర్వ్యాఖ్యానించిన ఆ పిల్లవైపు కొరకొరగా చూశాడు. చేతిలో కర్రఉంటే ఆ నడిడు బుర్రను చితకగొడతామనిపించిం దతనికి. కోపాన్ని గుటకలు గుటకలుగా మ్రింగసాగాడు.

అతను నుంచున్నాడు, ఆమె కూర్చోలేదు. అలాగే నిలిచింది. అంతలో తాను దిగవలసిన

---

### మీకు తెలుసా?

## జవాబులు

1. 1950 జనవరి 26 వ తేదిని.
2. 1944 లో కారాగారంలో.
3. 11 రాష్ట్రాలలో ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు చేసినది.
4. 1931 లో.
5. 40 సంవత్సరాలు.
6. 1904 వ సంవత్సరములో.
7. 1919 మార్చి 30 వ తేదిని. ★

బస్ స్టాప్ వచ్చేసింది. ఆ స్టాప్‌లో ఆ పిల్లకూడా దిగేసింది. బరాబరా తనముందే దిగేసింది. అతడా నెరవబోతున్న తలను మరోసారి చూశాడు భీకరంగా.

"ఈకాలపు పిల్లల సంగతే యింత. ఉన్నమాటంటే ఉలికిపోతారు. ఈలాంటివాడిని కాపుర మెలా చేస్తావమ్మాయ్? కాస్త ఓపిక ఉండాలి ప్రతిదానికీ" అని ఓదార్పు పడేశా డా పెద్దమనిషి.

ఘటనంతా చూస్తున్న ఆ పిల్లకు పమిట నంతా నోట్లో కూరుకున్నా నవ్వాగిందికాదు. బస్సు ఆగుతూనే పమిట నోటికడ్డంగా తీసుకుంటూ లోపల్నుంచి వచ్చే నవ్వును ఆపుకోలేక కిసుక్కుమని నవ్వుతూ అతనికి ఓరగా దూరంగా నిలిచింది.

అతడు దిగి, అది నడిరోడ్డు అని అయినా గమనించకుండా, ఆమెపైకి వెళ్లి మొహంపై ఓ పర్యాయం 'హి హి హి' అని వెకిలిగా నవ్వి "నుశీ! నాదగ్గర నిలవడానికి నీకేం హక్కుంది చెప్పు?" అని గర్జించాడు.

"నేనెందుకు నిలిచాను? నీ ప్రక్కన నీవెవరని నిలుస్తాను, నీ దగ్గర నీవే నా ప్రక్కకొచ్చి నిలచావ్. ఏమయ్యోయ్! మాటలు తిన్నగా రానీయ్!"

"అవును. నేనే నిలిచాననుకో. అంతమాత్రాన నా భార్య ననిపించుకోవడానికి నీకేం హక్కుంది?" అన్నాడతడు.

"నేనెందు కనిపించుకున్నాను? అనిపించుకునేదాన్నైతే నీ సరసనే కూర్చుండివుందును. అలా కూర్చో బుద్ధేయకే నిలుచున్నాను. కాని లోకం అందా మాట" అని ఆమె వెళ్లసాగింది.

"అంటుంది. లోకాని కేం! నేనిప్పుడెవరో తెలుసా? రావు బహద్దూర్‌గారి అల్లుడిని" అంటూ రొమ్ములు విరుచుకుంటూ, ఆమెకు ఎదురునైవున ఒక చిన్న మలుపులోకి తిరిగి రామమూర్తి యింటి తలుపుతట్టాడు.

రామమూర్తి పడకకుర్చీలో యిరుక్కుపోయిన వాడల్లా లేచి తలుపుతీసి విశ్వం మొహం చూచీ చూడగానే "ఏమోయ్! ఇప్పుడొచ్చావ్? ఏదైనా పిక్చర్ ప్రోగ్రామా?" అన్నాడు గడపలోనే.

"కాదు బ్రదర్. బ్రహ్మాండమైన తుపాను వచ్చిపడింది. అందుకే ఆదరాబాదరా బస్సులో పడి వస్తుంటే ఆ నుశీ ఉంది చూశావ్, ఎంత పని చేసింది!" అని బస్సులోని ఘటనంతా కామాల్లేకుండా చెప్పేశాడు.

"అయితే సికిందరాబాదు నుంచి వెడుతూ, వెడుతూ దారిలో యీ ప్రమాదం జరిపించుకొని, నాకు చెప్పడానికే నన్నమాట నీవిక్కడ దిగింది?"

"[illegible] మని నీదగ్గరికి వస్తున్నా. పద లోపలికెడదాం" అని రామమూర్తిని తోసుకెళ్లి కుర్చీలో కూలబడ్డాడు విశ్వం.

"జరిగిందీ ప్రమాదం! నేనిప్పుడే పేపర్లో 'రావు బహద్దూర్ కూతుళ్ల వరనిశ్చయం'

# జబ్ ప్యార్ కియాతో...

అనేదాంట్లో నీ పేరు చూచి అనుకున్నాలే! నేననలేదూ నీకు కల్యాణ మొచ్చిపడిందని, ఆ వచ్చిపడింది దానివెనకే యిదికూడా వస్తుందనుకున్నా! రానే వచ్చింది. ఆరంభంలో ఈ ప్రేమ పిచ్చి ఈలాగే ఉంటుందని. నీవెక్కడఉంటున్నావ్ భాయ్! ఎందుకు ఆ అమ్మాయి? నేను నీ హోదాకి తగిన కారు, తగిన మేడ కొనలేను. నగలు నాణ్యాలు ఏవీ పెట్టలేను అని చెప్పలేక పోయావ్ సెలెక్టు అయ్యే అప్పుడు?"

విశ్వానికి రామమూర్తిని లెంపకాయ చరుచుదామన్నంత కోపం వచ్చింది. కాని, దాన్ని దిగమ్రింగుకుంటూ "అసలు ప్రమాదం అదికాదు బ్రదర్. ఇదిగో చూడు. ఏకాఏకీని యాభై ఉత్తరాలొచ్చాయి. ఏ॥. ఎక్కడో భూకంపం వచ్చేసింది. నా ఆవేవారికంతా ఒకేసారి కొంపలు మునిగాయి బ్రదర్" అని ఏడుపు ముఖం పెట్టాడు.

"ఆఁ— ఏభై ఉత్తరాలే! ఒక్కసారికి!" అని రామమూర్తి ఆవులించినట్లు తెరుచుకొనిపోయిన నోటిని ప్రయత్నపూర్వకంగా మూసుకుని "ఒరేయ్! ఆ ఉత్తరాలన్నీ ఓ పర్యాయం యిట్టివ్వరా" అని విశ్వం చేతులోనుంచి ఆ కట్ట నందుకున్నాడు. విప్పి ఎదురుగా ఓ స్టూలుపై వేసుకొని పోస్టు ముద్రలన్నీ చూశాడు. ఫక్కున నవ్వాడు. "హోరి నీ అసాధ్యం కూలా, ఎక్కడా భూకంపం లేదోయ్. ఇదంతా లోకల్ డెలివరీయే! అప్పుడే ఆరంభించింది ప్రేమలేఖలు వ్రాయడం. నిమిషాని కొకటి వ్రాసినట్టుందే?"

"ఎవరోయ్ ఆమె?"

"ఇంకెవరు? నిన్నటి నీ ప్రియురాలు. రావు బహద్దూరుగారి రెండవ కూతురు."

"అయితే యివన్నీ ఒక్కర్తే వ్రాసిందంటావా?"

"వ్రాయకుంటే మరి గాలికి కొట్టుకొచ్చినాయా? నామాట అబద్ధమైతే చించి చదవ్వోయ్" అని తానే బరాబరా ఒకటి చించి "ఇక చూచుకో భాయ్ నా గెస్" అని దాన్నందించాడు విశ్వానికి.



కూలీవాడు కుటీర గర్భమున
నాక్రోశించె దైన్యంబునన్'
చిత్రం — ఆర్. ఎస్. రావ్ (ఖరగ్‌పూర్)

"ప్రియమైన విశ్వానికి,

నిన్న మీరు నా గదిలోనికి వచ్చినమస్కరిస్తూనే అలికి నమస్కరించేవారని మిమ్మల్ని నా స్నేహితురాండ్రంతా గేలిచేశారు. నేనింతవరకు ఎవరి భార్యనుకాకున్నా మీకన్న మొదలు వచ్చిన వారు నాకెవ్వరు నమస్కరించలేదు. సాటి మనిషిని మనిషిగా చూడలేని వారి గొప్పతనం వారికే ఉండనీ అనిపించింది నాకు. నాకు ముఖ్యంగా మీలో కనిపించింది ఎదుటివారిని గౌరవించగల మర్యాద. అదిచూచే నేను మిమ్మల్ని సెలెక్టు చేసుకున్నాను. ఆ విషయమే ప్రొద్దున ఫోనులో చెబుదామని రెండు మాటలు మాట్లాడేవరకే మీరు దాన్నటుంచి వెళ్లారు. నాతో మాట్లాడడానికి మీకు తీరిక చిక్కడం కష్టం కాబట్టి తీరికవేళలో దీన్నైనా చదివి నా హృదయం తెలుసుకోగలరని వ్రాస్తున్నా.

ఇట్లు
మీ ప్రియురాలు,
ప్రవాళం."

చదువుకొన్న విశ్వం ఎగిరి గంతేసి, "నిజమేనోయ్ భాయీ నీవన్నది. ఈవిడ ప్రొద్దున్నే ఫోనులో నాతో ఇంత భారతం చెబుదామనుకుందేమో కాని, నేనటు వెళ్లానట్లా!" అని కొంచెం ఆలోచించి, "కాదురోయ్ బ్రదర్! నేనింతవరకు ప్రేమలో కొట్టుకొంటున్నాను. మొదటి సారిగా నేను నిన్ను ప్రేమించాను అని ప్రవాళం నోటెంటా వినేవరకు నా హృదయం పది నిమిషాలు నిదీ పట్టించుకోలేదు. అది చూచేనేమో నేను ఫోనుదగ్గరినుంచి వెళ్లాననుకుంది. నాకీపని తప్ప వేరే పనేముంది?" అన్నాడు చేటంత ముఖం చేసుకొని.

"బహుశా యిది ఆమె వ్రాసిన మొదటి ఉత్తరమై ఉంటుంది భాయ్! అందుచేత కావలసిన నాటి ప్రస్తావన ఏమీ లేదు. తర్వాత తర్వాత వలపిన సరంజామ ఒకటొకటి జ్ఞాపకం వచ్చినట్లల్లా ఒకటొకటే వ్రాసి పడేసి ఉంటుంది" అన్నాడు రామమూర్తి తేలికగా.

"అంతేనంటావా బ్రదర్!" అన్నాడు దిగులు పడి విశ్వం.

"నూటికి నూరుపాళ్లు. చూచుకో" అన్నాడు రామమూర్తి.

అక్కడే కూర్చొని టేబులు లాంతరు సరిచేసుకొని ఇంకొకటి చింపాడు విశ్వం.

"ప్రియమైన విశ్వానికి,

నాలుగు నెలల్రకితం పబ్లిక్ గార్డెన్స్‌లో నేను మనీపర్సు పోగొట్టుకొని వెదుకులాడుకుంటున్నపుడు వెనకనుండి 'యిదేనాండి, మీపర్సు?' అని నా పర్సు నాకు తెచ్చిపెట్టారు. ఆ తొలి [illegible] తృణీకరించరని ఆశిస్తున్నాను.

ఇట్లు,
మీ లీల."

"అరే! ఆనాడు థాంక్సుఅయినా చెప్పలేదే ఆ అమ్మాయి!" అంటూ మరొకటి చించాడు.

"డియర్ విశ్వం,

రెండు నెలల్ క్రితం సుల్తాన్‌బజారులో నీవు నాకు సైకిల్ టోకరా యిచ్చావు. అందరూ తప్పు నీదన్నారు. వాస్తవానికి రాంగ్‌సైడ్ నడిచిన తప్పు నాది. ఏం చేయను? ఎంతోకాలం నుండి నిన్ను వేటాడుతూ, నీవెంతకీ పలుకరించనందున నేనానాడా విధంగా చేశాను నీ దృష్టికి రావడానికి. నీవు నన్ను మరువలేదనుకుంటాను. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నా ప్రేమ నంగీకరించు.

ఇట్లు,
నీ మాధవి."

"అరే యీ టోకరామారి ఎంతపని చేసింది!" అంటూ ఇంకొకటి చింపాడు.

"ప్రియమైన విశ్వం!

ఆనాడు మీరు నారాయణ్‌గూడా సందులో నుండి వెళ్తుంటే మీపై కుళ్ళచిమ్మింది నేనే. మీరు తలుపు టకటకలాడించేవరకు గుండె దడదడలాడి నక్కిపోయాను. మీతో మాట్లాడింది మా బామ్మ. మీరామె మాటలకు మరేమనుకోవద్దు. రేపిపాటికి పబ్లిక్ గార్డెన్సుకు రావలసింది. బాదంచెట్టు క్రింద నిరీక్షిస్తూంటాను.

ఇట్లు,
మీ మధురం."

"ఈ మధురం వెంట్రుకలు తీయించుకున్న కాళికాదేవి మనమరాలా!" అని వాళ్ళు కరుముకొని వేరొకటి చింపాడు.

"మిస్టర్ విశ్వం,

కాలేజి మానేసిన తర్వాత ఆవుపేడయిపోయావు కనిపించకుండా. నీతో అత్యవసరంగా మాట్లాడవలసిన పనుంది. రేపు సాయంత్రం నీకోసం పార్కులో ఎదురుచూస్తూంటాను.

నీ వనజ."

ఒకటొకటి చదువుకునే సరికి మళ్ళొకసారి అతనికి పిచ్చెత్తి "ఒరేయ్, మూర్తీ! ఇవన్నీ ఒకరే వ్రాసినవి కావురోయ్" అని కేకేశాడు విశ్వం.

ప్రక్కగా కూర్చొని ఇస్త్రీ దశకు వచ్చిన రామమూర్తి "ఒక్క మగాడి కింద రాడవాళ్ళ మున్నవే! జనాభా లెక్కల్లో స్త్రీసంఖ్య తక్కువని తేలిందే భాయ్. ఇక కట్టిపెట్టవోయ్ ఈ ప్రేమలేఖల పంచాంగం. అవి చదువుకునేకంటే ప్రపంచంలో తలనొప్పి పుట్టించుకొనే పని యింకొకటి లేదు" అని అవి కట్టి పెట్టించాడు.

నిన్నటివరకు తనను ఎవరూ ప్రేమించలేదని బాధపడిన తనను ఇక మొత్తంగా ఏకాఏకీ ఇందరు ప్రేమించేశారేమో అతని గుండె చెరువయి పోయింది. "చెప్పరా బ్రదర్ యింకేమి చేయడం?" అన్నాడు విశ్వం.

"ఇంకేమిటోయ్, రావు బహద్దూర్ అల్లుడివయిపోయిన తర్వాత ఈ పూచికపుల్లల్తో పనేమిటి? అందరికీ 'మీరు తెలివి తక్కువగా చేసుకున్న స్వయంకృతాపరాధానికి నేను బాధ్యుడను కాను' అని సమాధానాలు వ్రాసి పడేసేయి."

"వ్రాయమంటావా?"

"అబ్బ! ఇన్నింటికి చేతి సమాధానాలు వ్రాయడమంటే సాధ్యమా! ముద్రణాలయానికెళ్లి కావలసిన మాటర్ యిచ్చి ప్రతులు తీయించు."

విశ్వం విపరీతంగా చూశాడతనివైపు.

"నిజం భాయ్, నామాట. ఇంకేం పని చెప్పు వీరందరితో?" అన్నాడు మూర్తి.

మరునాడు పదిగంటలకు రామమూర్తి అతన్ని వెంటేసుకొని సుల్తాన్‌బజారుకు వెళ్లి, "అధమం ఓ అయిదు వందల ప్రతులైనా వేయించుకొనని పక్షంలో యిక్కడి యువతుల జవాబాకేం చాల్తాయ్?" అన్నాడు.

"ఏమిటీ? ఇదేమన్నా పెళ్ళా, యిందరికి పంపటానికి?"

"కాకుంటేమాత్రం?"

"నేనందర్ని వేటాడానంటావా?"

"ఏమో! నీవు సెలక్టయినావని విన్న మొదటి క్షణమే పరాయివాడనై పోతున్నానేమో అని ఏళ్ళ ఉత్తరాలొచ్చాయి. దాన్నిబట్టి చూస్తే ఇదేదో బ్రహ్మాండమైన వ్యాపకమని అనిపిస్తుంది. నాదగ్గర దాపరికమెందుకు? కనీసం మూడు వందల ప్రతులైనా కొనాలి మనం. కాని, ఇంకొక చిన్న సలహా. ఎలాగూ వచ్చేనెల 16 వ తేదీన పెళ్లి ఖాయం. రావుబహద్దూర్ అల్లుడివై పోతున్నందుకు దర్జాకి తగ్గట్టు ఒకేసారి పెళ్లిపత్రికలే కొని, వాటిపై నిన్ను ప్రేమించేవారికి ఓదార్పు, రెండవ వైపు పెళ్లి ప్రత్యేకాహ్వానం అచ్చేయించి, వాటన్నిటిని ప్రత్యేకాహ్వానాల క్రింద ఉత్తరాలు వ్రాసినవాళ్లకి పంపుదాం" అన్నాడు రామమూర్తి.

"నీ ఇష్టం" అన్నాడు విశ్వం.

మిత్రుడి ఆజ్ఞ అయిందే తడవుగా ముద్రణాలయం వెళ్లి బరా బరా వారికి మాటర్ గీసి, మధ్యాహ్నం రెండింటికల్లా బయటికి తెచ్చి ఇరవై రూపాయల బిల్లుతో ఇచ్చాడు విశ్వానికి.

విశ్వం వాని జతకు ఓ లిఫాఫాల కట్ట పట్టుకుని పోస్టు బిళ్ల లంటించి తనకు ఉత్తరాలు వ్రాసినవారందరి పేరా పోస్టుచేసి మిగిలినవి పట్టుకొని అంతా ముప్పయి రూపాయల చిల్లరతో గదికి చేరి తాళం తీశాడు. గదిలో ఫోను గణ గణ మ్రోగుతూనే ఉంది.

అతడు గబాగబా వెళ్లి రిసీవరెత్తి చెవిదగ్గర పెట్టుకొంటూ "హలో! హలో!" అన్నాడు.

"ఎవరు, విశ్వనాథంగారేనా?"

"ఆఁ! ఆఁ!"

"మిస్టర్ విశ్వం, నేను ప్రవాళాన్ని. మీ సంగతంతా నిన్న రాత్రే తెలిసింది, మీరు నాకోసం ప్రయత్నించినట్లు ఎందరో యువతులకోసం ప్రయత్నం చేశారని. మీ రీలాంటివారని తెలిస్తే నేను మిమ్మల్ని సెలక్టు చేసుకునేదాన్ని కాదు."

"అందులో నాతప్పేంలేదండి! అంతా వారిదే. నేను మిమ్మల్నే పెళ్లి చేసుకోవడానికి స్థిరపడి ఈనాడు పత్రికలు కూడా వేయించుకొని పంచుతున్నాను."

# జీవన గంగ

## గుంటూరు శేషేంద్ర శర్మ

ఒక కన్నీటి కణమ్ముచాలు రసవ
దుదార సాహిత్యముల్
ముకురింపంగ, ననేక కృత్రిమ సుమ
స్ఫూర్తి చ్ఛటావాటికా
నికటాంతఃపుర జీవనస్థితులు వ
ర్ణింపంగ పొంగారునే
ఒక సాహిత్య రస ప్రసార కణమే
నుత్పన్నమై యెన్నడున్.
వ్యథచే దీనులగాథ కొక్కటయినన్
బాష్పమ్ము రాకున్నచో
పదబంధమ్ములు బంధుర ప్రణయ
భావస్పంద సందోహముల్
మృదులమ్ముల్ పదివేలు కూర్పుమది
సాహిత్యమ్మె రాహిత్యమై
నిదురం బోవును గాక కాలకుటిలో
నిర్గంధ బంధూకమై.
చదువుట గొప్పగాదు; ఒక సాగర
మంత విషద సాహితీ
కదన పదార్థ సంకలిత గ్రంథ
సమూహము వ్రాసి పెద్దయై
బ్రదుకుట గొప్పగాదు; చివరం
బరమార్థము నిత్యజీవన
ప్రథన సమన్వయం బగు తెరంగున
తాను చరింపకున్నచో.
ప్రేమను గూర్చి గ్రంథములు పెక్కు
రచించుటకన్న పీడిత
శ్రామిక కోటికై బ్రతుకు సర్వము
పర్వమువోలె మంజుల
ప్రేమ సుధాలవాల మొనరించుట
భావ రసార్ద్ర సాహితీ
స్వామికి లక్షణం బగును; చాలవు
శబ్దసమూహ మోహముల్.
పుస్తకమ్ములు చూడ మస్తకమ్ములు పోవు
జగతి జాడ చూడజాలరందు;
మను చరిత్రలందు మహిమ యేమున్నది?
కనుడు చదువుడు మనుగడ చరిత్ర.
ప్రాశస్త్యంబులు శీతశైల శిఖర
ప్రాంతమ్ములన్ మెట్టకే
కాశీలో గయలో ప్రయాగలో మహా
గంగాఝురీ తోయముల్
దోసిళ్ళంగొని త్రాగినట్లుగ జగ
ద్వైతంబుగా నున్న యీ
రాశీభూత మనుష్య గాథకయి యే
లా గ్రంథ సందోహముల్.
నానాపంక కళంక సంకలిత పు
ణ్యక్షేత్ర జాలంబునన్
గానం జాలవు పూర్ణసత్యమును; నీ
గ్రంథంబులన్ వీడి శో
కానం దేలు ప్రపంచ మానవ మహా
కాసార తీరంబులన్
జావా జీవన గంగ ద్రావుమని
విశ్వప్రేమ పీయూషముల్. ★




"ఆఁ—పెళ్లిపత్రికలా? నా అనుమతి లేనిదే అప్పుడే పత్రిక లెందుకు అచ్చువేయించి పంచుకున్నారు? మా నాన్న వింటే మీపైన పరువునష్టం దావా తీసుకువస్తాడు. నేను మిమ్మల్ని కాన్సిల్ చేసుకున్న విషయం మళ్లీ రాత్రే పత్రికకు పంపాను. అప్పుడే ఈ వార్త మీకు చెపుదామని ఫోను చేస్తే రాత్రినుండి మీరు గదిలో లేనట్లున్నారు."

"ఆఁ! నన్ను ప్రేమించడం మళ్లీ మానేశారా?"

"షటప్! అతిగా వాగకు" అని ఆమె కోపంగా రిసీవరుపెట్టిన చప్పుడైంది ఫోనులో.

'అయ్యయ్యో! ఈ వార్త ఓ గంటముందు తెలిస్తే ఎంత బాగుండును. ప్రమాదం తప్పిపోవునుగదా' అనుకున్నాడు. ఏదీ తోచక మళ్లీ రోడ్డునపడి రామమూర్తి దగ్గరికెళ్లి అతన్ని పట్టుకొని ప్రవాళం మనసు మారి తనను ఫోను పగిలే చీవాట్లేసిందని ఆ కథనంతా చెప్పుకొని భోరుమన్నాడు. తెప్పరిలుకొని "ఇది అంతా ఆ మణి పనే. నిన్న బస్సులో నాతో పేచీపడిందని చెప్పాను చూడు. అది బస్సులో దిగి అక్కడికే వెళ్లినట్టుంది. ఎంత పని చేసిందోయ్!" అన్నాడు,

# జబ్ ప్యార్ కియాతో...

మళ్లీ ఏడుస్తూనే.

"అంచేత, నేను మొదలే అన్నాను ఈ ప్రేమలో పడ్డవారికి బుద్ధి వుండదని. నీవు నాక్కూడానా అన్నావు. అయితే నీకు వుందేమో అనుకున్నాను. నేను మొదలే చెప్పానా లేదా, నీవు నాకో మేనమరదలుందంటే అదే నీ పెళ్లామై పుట్టివుంటుందని? పెళ్లాం పుట్టకుండా మగాడేలా పుడతాడని నేనప్పుడే అనుకున్నాను. ఇంకా ఆట్టే ఆలోచించి మెదడు పాడుచేసుకొనడమెందుకు? ఏదైనా సినిమాకైనా వెడదాం పద" అంటూ రామమూర్తి, విశ్వాన్ని పట్టుకువెళ్లాడు.

సినిమా అయిపోయి ఇంటికి వెళ్లడానికి మళ్లీ బస్సుస్టాప్‌లో నిలిచారు. సరిగా అదే స్టాపుకు మణి కూడా ఎక్కడినుంచో వచ్చింది. కాని విశ్వాన్ని చూడకుండా చేతులుకట్టుకొని ఓరగా నిలిచింది.

బస్సులిక ఆగిపోతున్నవి. ఆఖరి బస్సు ఒకటే వచ్చింది కాని, బరాబరా ఆత్రంతో అక్కడ నిలబడ్డ ముగ్గురూ బస్సుదగ్గరికి వెళ్లారు కండక్టరు రామమూర్తిని మాత్రం ఎక్కించుకొని విశ్వానికి చోటులేదని దూరంగా నెట్టేసరికి, అతడు ఏడుపు ముఖంతో దూరంగా నుంచున్నాడు. తర్వాత కండక్టరు మణిని చూచి "ఎక్కమ్మా! ఎక్కు" అన్నాడు. ఆమె క్షణమాత్రం సందేహించినట్లు చేసింది.

కండక్టర్ నాలిక కరుచుకొని, "అయాం సారీ. రావయ్యా పెద్దమనిషీ రా! రా! ఎక్కు" అని ఇద్దర్నీ ఎక్కించుకొన్నాడు.

అవమానంపై అవమానానికి విశ్వం ముఖం సప్తపాతాళాలు పోయింది. లోపల రామమూర్తి ప్రక్కగా నిలిచాడు.

కండక్టరు ధోరణి అర్థమైన రామమూర్తి మణి వైపు 'నీవేనా కథానాయకురాలి' వన్నట్లు చూశాడు. ఆమె విశ్వం వైపు 'ఇప్పుడైనా ఏమంటావు?' అన్నట్లు చూసింది.

ప్యార్ కియా కోయి చోరీ నహీ కీ!
ఛుప్ ఛుప్ ఆహే భర్‌నా క్యా?
జబ్ ప్యార్ కియా తో డర్‌నా క్యా?
అనే పాటవినిపించింది బస్సు కదులుతూంటే. ★